RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్ ఆఫ్ ప్రజలు

ప్రజల గొంతుక - నిజం కోసం..

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | మంగళవారం, సెప్టెంబరు 8, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 128 | పేజీలు: 8 | వెల : రూ.1

## ఉద్యోగాల పేరుతో మోసం
## ప్రముఖ యూట్యూబర్ నందన అరెస్ట్




# అసెంబ్లీ గేటు వద్ద ఉద్రిక్తత

## నల్ల టీషర్టులతో వచ్చిన బీఆర్ఎస్ నేతలను అడ్డుకున్న పోలీసులు

- గేటు వద్దే బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు
- తోపులాటలో కిందపడిన హరీశ్, జగదీశ్‌రెడ్డి
- కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- మహిళా ఎమ్మెల్యేలతో పోలీసులు దురుసుగా ప్రవర్తించారంటూ బీఆర్ఎస్ ఆరోపణ
- టీషర్టు విప్పి సభలోకి అనుమతించాలని హరీశ్‌రావు డిమాండ్
- తాతా మధు వ్యాఖ్యలపై అధికార, విపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం

**తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాల ప్రారంభ రోజే అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సమావేశాలకు హాజరయ్యేందుకు నల్ల టీషర్టులు ధరించి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీ ప్రధాన ద్వారం వద్ద పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. నేతలు అక్కడే బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో కొద్దిసేపు అసెంబ్లీ పరిసరాలు నిరసనలతో మార్మోగాయి. లోపలికి వెళ్లేందుకు బీఆర్ఎస్ సభ్యులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది.**



హైదరాబాద్: సోమవారం ఉదయం గన్‌పార్కు వద్ద అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. అనంతరం కేటీఆర్, హరీశ్‌రావు నేతృత్వంలో నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి బయలుదేరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఇచ్చిన హామీలను

(మిగతా 2వ పేజీలో)

## సభాపతికి అవమానం..
# సీఎం తీవ్ర ఆగ్రహం

- తాతా మధు వ్యాఖ్యలు నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు అవమానం
- సభాపతి పదవికి పార్టీలకు అతీతంగా గౌరవం ఇవ్వాలి
- అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- తాతా మధు సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని సీఎం డిమాండ్
- ప్రతిపక్ష నేత కేసీఆర్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని స్పష్టీకరణ
- ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్వయం నియంత్రణ విధానం అవసరం
- బీఆర్ఎస్ సభ్యులను రెచ్చగొట్టారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపణ




హైదరాబాద్: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ ఘటనను రాష్ట్రానికే చీకటి రోజుగా అభివర్ణించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. సభాపతిని అవమానించడం అంటే యావత్ తెలంగాణ ప్రజలను అవమానించడమేనని అన్నారు. సభాపతి పదవి అత్యున్నతమైనదని, ఆ స్థానంలో ఉన్న వ్యక్తిని గౌరవించడం పార్టీలకు అతీతంగా ప్రతి సభ్యుడి బాధ్యత అని స్పష్టం చేశారు. సోమవారం భోజన విరామం అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు శాసనసభ తిరిగి సమావేశమైంది. తాతా మధు వ్యాఖ్యలపై విస్తృతంగా చర్చ చేపట్టాలని సభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించారు. అదే సమయంలో బీజేపీ సభ్యులు 22ఏ అంశంపై చర్చకు పట్టుబట్టి ప్లకార్డులతో నిరసన తెలిపారు. బీఏసీ సమావేశంలో చర్చించిన తర్వాత ఆ అంశాన్ని చేపట్టవచ్చని మంత్రి సూచించారు. అయితే స్పీకర్‌కు జరిగిన అవమానంపై చర్చ

(మిగతా 2వ పేజీలో)



## ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు.. పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

- అసెంబ్లీకి వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని పోలీసులకు ఆదేశం
- నిబంధనల ఉల్లంఘనపై స్పీకర్ చర్యలు తీసుకుంటారని స్పష్టీకరణ
- మహిళా ఎమ్మెల్యేలపై దాడి ఘటనపై విచారణ జరపాలని ఉత్తర్వులు




## నేను స్పీకర్‌ను, ఛైర్మన్‌ను దూషించలేదు నా మాటలను కాంగ్రెస్ వక్రీకరిస్తోంది: ఎమ్మెల్సీ తాతా మధు

- అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు
- స్పీకర్ స్థానంపై తనకు అపారమైన గౌరవం ఉందని వ్యాఖ్య
- తన గొంతు నొక్కేందుకు యత్నించిన పోలీసు అధికారులపై మాత్రమే తాను ఆగ్రహం వ్యక్తం చేశానన్న మధు

## జన్వాడ అక్రమ వెంచర్‌పై ఉక్కుపాదం..
# 60 ఎకరాల లేఅవుట్ కూల్చివేత

- 111 జీవో నిబంధనలను ఉల్లంఘించడంతో అధికారుల కఠిన చర్యలు
- హెచ్ఎండీఏ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్త ఆపరేషన్
- క్లబ్‌హౌస్ పిల్లర్లు, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలను ధ్వంసం చేసిన అధికారులు
- సీఎంసీ పరిధిలో మరో 16 అక్రమ కట్టడాలను కూడా తొలగింపు



హైదరాబాద్ : హైదరాబాద్ శివారులోని శంకర్‌పల్లి మండలం జన్వాడలో ఏర్పాటు చేసిన భారీ అక్రమ వెంచర్‌పై అధికారులు కొరడా ఝుళిపించారు. గండిపేట జలాశయ పరిరక్షణకు ఉద్దేశించిన 111 జీవోను ఉల్లంఘిస్తూ సుమారు 60 ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ లేఅవుట్‌ను సోమవారం హెచ్ఎండీఏ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) అధికారులు సంయుక్తంగా కూల్చివేశారు. ఈ కూల్చివేత ఆపరేషన్‌లో భాగంగా, వెంచర్‌లో క్లబ్‌హౌస్ కోసం నిర్మిస్తున్న పిల్లర్లను, కాంక్రీట్ నిర్మాణాలను ఎక్స్‌కవేటర్లతో నేలమట్టం చేశారు. అలాగే, అక్రమంగా వేసిన రోడ్లు, ఫుట్‌పాత్‌లు, బాక్స్ డ్రెయిన్లను కూడా పూర్తిగా ధ్వంసం చేశారు. రెండు రోజుల క్రితం హెచ్ఎండీఏ, రెవెన్యూ, ఇరిగేషన్, సీఎంసీ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, అక్రమాలను

(మిగతా 2వ పేజీలో)




## తెలంగాణలో 'ఎస్ఐఆర్' గడువు
# మరోసారి పొడిగింపు

- అక్టోబర్ 7 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్స్ స్వీకరణ
- సీఎం రేవంత్ విజ్ఞప్తిని అంగీకరించిన ఎన్నికల సంఘం
- నవంబర్ 9న తుది ఓటర్ల జాబితా విడుదల

హైదరాబాద్ : తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమం గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది. జాబితాపై అభ్యంతరాలు, క్లెయిమ్‌లు దాఖలు చేసేందుకు అక్టోబర్ 7వ తేదీ

(మిగతా 2వ పేజీలో)

## గ్యాస్ వినియోగదారులకు గుడ్‌న్యూస్
# బుకింగ్‌పై కేంద్రం కీలక నిర్ణయం



- గ్రామీణ ప్రాంతాల్లోనూ 25 రోజులకే రీఫిల్ బుకింగ్
- పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు ఇక ఒకే నిబంధన
- వెంటనే అమల్లోకి రానున్న కొత్త విధానం
- 45 రోజుల గ్రామీణ నిబంధనకు కేంద్రం ముగింపు
- ఐఓసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్‌కు ఆదేశాలు

## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం..
# 12 మంది దుర్మరణం

- ఉత్తరప్రదేశ్‌లోని బాఘ్‌పత్‌లో పికప్ వాహనం బోల్తా
- ప్రమాదంలో 12మంది మృతి, పదుల సంఖ్యలో గాయాలు
- రాజస్థాన్ నుంచి బదౌన్ వెళ్తుండగా అర్ధరాత్రి ఘటన
- డివైడర్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం జరిగిందని ప్రాథమిక అంచనా
- మృతుల కుటుంబాల కోసం హెల్ప్‌లైన్ నంబర్ ఏర్పాటు



వాయిస్ ఆఫ్ ప్రజలు
మంగళవారం, సెప్టెంబరు 8, 2026

# సభాపతికి అవమానం.. సీఎం తీవ్ర ఆగ్రహం



అత్యంత ప్రాధాన్యమైనదని అధికార పక్షం పేర్కొంది. ఈ దశలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని సుదీర్ఘంగా మాట్లాడారు. స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైన అత్యున్నత స్థానం అని, ముఖ్యమంత్రి అయినా, సాధారణ సభ్యుడైనా సభాపతి ముందు సమానమేనని పేర్కొన్నారు. అలాంటి స్థానంలో ఉన్న వ్యక్తిని కించపరిచేలా మాట్లాడటం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు.

**'తెలంగాణ సిగ్గుపడే ఘటన'**

తాతా మధు ఉపయోగించిన భాష సభ్య సమాజం అంగీకరించలేనిదని సీఎం అన్నారు. వ్యక్తిగతంగా స్పీకర్‌కు జరిగిన అవమానంగా కాకుండా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానంగా ఈ ఘటనను చూడాలని సూచించారు. సభలోని అన్ని పార్టీల సభ్యులు ఈ వ్యాఖ్యలను ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. ఇలాంటి ఘటనలను ఉపేక్షిస్తే భవిష్యత్‌లో శాసనసభ గౌరవానికి భంగం కలిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. చట్టసభల్లో ఏం మాట్లాడినా చెల్లుతుందనే పరిస్థితి రాకుండా కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సభలో స్వయం నియంత్రణ విధానాన్ని తీసుకురావాలని సూచించారు.

**కేసీఆర్ క్షమాపణ చెప్పాలి**

తాతా మధు వ్యాఖ్యలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ బాధ్యత వహించి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడి సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్పీకర్‌ను అవమానించిన ఘటనపై రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఒకే వైఖరి తీసుకోవాలని కోరారు. బీజేపీ సభ్యులు 22ఏపై చర్చకు పట్టుబడుతున్న సమయంలోనూ సీఎం తీవ్రంగా స్పందించారు. సభాపతిని అవమానించిన అంశాన్ని పక్కన పెట్టి ఇతర అంశంపై మాత్రమే చర్చకు పట్టుబట్టడం సరికాదన్నారు. బీఆర్ఎస్‌ను కాపాడుతున్నారనే భావన ప్రజల్లో కలిగేలా వ్యవహరించవద్దని బీజేపీ సభ్యులకు సూచించారు.

**'ఫాంహౌస్ నుంచే పురిగొల్పారు'**

అసెంబ్లీ సమావేశాలకు ముందు రోజు బీఆర్ఎస్ నాయకత్వం ఫాంహౌస్‌లో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ సభ్యులను రెచ్చగొట్టిందని సీఎం ఆరోపించారు. పోలీసులపై దాడికి ప్రయత్నించడం, సభాపతిని అవమానించడం సాధారణ రాజకీయ నిరసన కాదన్నారు. ఇవి తీవ్రమైన చర్యలని పేర్కొన్నారు. సభా ప్రాంగణంలో స్పీకర్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడటం క్షమించరాని విషయమని అన్నారు. ఇలాంటి చర్యలను ఇప్పుడే నియంత్రించకపోతే రాబోయే తరాలు చట్టసభల తీరును ప్రశ్నించే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

**బీఆర్ఎస్‌పై దళిత వ్యతిరేక ముద్ర**

బీఆర్ఎస్ గత పాలనను కూడా సీఎం ప్రస్తావించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన సమయంలో దళితుల పేరుతో అనేక హామీలు ఇచ్చిన ఆ పార్టీ.. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. దళిత ముఖ్యమంత్రి, మూడు ఎకరాల భూమి, దళిత బంధు వంటి హామీలను ప్రస్తావిస్తూ బీఆర్ఎస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. దళిత ఉప ముఖ్యమంత్రిని పదవి నుంచి తొలగించడం నుంచి నేరెళ్ల ఘటన వరకు పలు అంశాలను సీఎం సభలో ప్రస్తావించారు. కాంగ్రెస్ సీఎల్పీ నాయకుడిగా దళితుడికి అవకాశం వచ్చిన సమయంలో పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి ప్రతిపక్ష హోదా లేకుండా చేశారని బీఆర్ఎస్‌పై ఆరోపణలు గుప్పించారు.

**'తల్లిని దూషిస్తే రక్తం మరుగుతుంది'**

తల్లిని అవమానించేలా ఎవరైనా మాట్లాడితే ఏ కుమారుడికైనా ఆవేశం వస్తుందని సీఎం అన్నారు. అదే తరహాలో సభాపతిని, ఆయన కుటుంబాన్ని అవమానించే భాషను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదన్నారు. ఇలాంటి చర్యలపై చట్టసభలోనే తగిన నియంత్రణ ఉండాలని స్పష్టం చేశారు. విశృంఖలత్వం, అడ్డగోలుతనం, ఏం మాట్లాడినా చెల్లుతుందనే ధోరణికి అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు. క్షమించి వదిలేస్తే చట్టసభల ప్రతిష్ఠ దెబ్బతింటుందని పేర్కొన్నారు. ఈ ఘటనపై సమగ్రంగా చర్చించి భవిష్యత్‌లో ఇలాంటి పరిణామాలు చోటుచేసుకోకుండా కఠినమైన స్వయం నియంత్రణ విధానాన్ని రూపొందించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# అసెంబ్లీ గేటు వద్ద ఉద్రిక్తత




అమలు చేయడంలో విఫలమైందంటూ టీషర్టులపై నినాదాలను ముద్రించారు. ఈ దుస్తులతో సభలోకి రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేసి వారిని ప్రధాన గేటు వద్ద నిలిపివేశారు. దీంతో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు గేటు వద్దే కూర్చొని నిరసనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అసెంబ్లీలోకి అనుమతించాలని డిమాండ్ చేశారు. పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నించడంతో బీఆర్ఎస్ నేతలకు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం తోపులాట జరగడంతో హరీశ్‌రావు, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి కిందపడిపోయారు. జగదీశ్‌రెడ్డి అస్వస్థతకు గురికావడంతో తోటి నేతలు ఆయనకు సపర్యలు చేశారు. పోలీసులు తనను సభలోకి అనుమతించకపోవడంపై హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ధరించిన నల్ల టీషర్టును విప్పి, దానిపై ఎలాంటి నినాదాలు లేవని.. ఇక తనను లోపలికి అనుమతించాలని పోలీసులను కోరారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి కూడా టీషర్టులు విప్పి నిరసన తెలిపారు. అయినప్పటికీ పరిస్థితి సద్దుమణగకపోవడంతో పోలీసులు పలువురు బీఆర్ఎస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు. కేటీఆర్‌ను పోలీసులు బలవంతంగా వాహనంలోకి ఎక్కించేందుకు ప్రయత్నించడంతో ఆయన తీవ్రంగా స్పందించారు. హరీశ్‌రావు, బండారు లక్ష్మారెడ్డి, శంభీపూర్ రాజు తదితరులను కూడా పోలీసులు అదుపులోకి తీసుకుని తెలంగాణ భవన్ వైపు తరలించారు. మరికొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ ప్రధాన గేటు వద్దే నిరసన కొనసాగించారు. తోపులాట సందర్భంగా మహిళా బీఆర్ఎస్ నేతలు పోలీసుల తీరుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సబితా ఇంద్రారెడ్డి తనతో పోలీసులు దురుసుగా వ్యవహరించారని ఆరోపించారు. సునీతా లక్ష్మారెడ్డి తన చీరను పోలీసులు లాగారని ఆరోపిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. సబిత, సునీతతో పాటు కోవా లక్ష్మి తదితరులు గేటు వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం వారిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. సభలోకి వెళ్లే అవకాశం ఇవ్వకుండా తమను బయటే అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆరోపించారు. తమ పార్టీ ప్రజాప్రతినిధులపై పోలీసులు వ్యవహరించిన తీరుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ గేటు వద్ద జరిగిన పరిణామాలను బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఖండించారు. ఇదే సమయంలో పోలీసులతో జరిగిన వాగ్వాదంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు మరో వివాదానికి దారితీశాయి. స్పీకర్‌ను ఉద్దేశించి ఆయన అనుచిత వ్యాఖ్యలు చేశారని అధికార కాంగ్రెస్ ఆరోపించింది. ఈ అంశాన్ని సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో ప్రస్తావిస్తూ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాతా మధుతో రాజీనామా చేయించాలని, ప్రతిపక్ష నేత బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ సభ్యులు కూడా తాతా మధు వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు బీఆర్ఎస్ మాత్రం అసెంబ్లీ గేటు వద్ద తమ పార్టీ నేతలపై జరిగిన పరిణామాలకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని, పోలీసుల వ్యవహారంపై క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. అసెంబ్లీ ప్రాంగణం వెలుపల చోటుచేసుకున్న పరిణామాల ప్రభావం సభా వ్యవహారాలపైనా పడింది. తమ పార్టీ సభ్యులపై పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ స్పీకర్ అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు హరీశ్‌రావు ప్రకటించారు. దీంతో తొలిరోజే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య విభేదాలు మరింత తీవ్రరూపం దాల్చాయి. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై నిరసన తెలిపేందుకు బీఆర్ఎస్ చేపట్టిన నల్ల టీషర్టుల కార్యక్రమం.. అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద పోలీసులతో జరిగిన ఘర్షణతో రాజకీయంగా మరింత వేడిని పెంచింది. సభలోకి వెళ్లే ముందు చోటుచేసుకున్న ఈ పరిణామాలు రానున్న సమావేశాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదాలు మరింత ముదిరే పరిస్థితిని సూచిస్తున్నాయి.

## ఉద్యోగాల పేరుతో మోసం
## ప్రముఖ యూట్యూబర్ నందన అరెస్ట్

**శంషాబాద్ విమానాశ్రయంలో యూట్యూబర్ నందన అరెస్ట్**

**లుకౌట్ నోటీసులు ఉండటంతో అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**లండన్‌లో ఉద్యోగాల పేరిట డబ్బు వసూలు చేశారన్న ఆరోపణలు**

**ఇబ్రహీంపట్నం పోలీసులకు నందనను అప్పగించిన అధికారులు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



ప్రముఖ యూట్యూబర్ నందనను శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆమెపై ఇప్పటికే లుకౌట్ నోటీసులు పెండింగ్‌లో ఉండటంతో విమానాశ్రయంలో ఆమెను గుర్తించి అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే.. నందన, ఆమె భర్త కలిసి లండన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురి నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఈ మోసంపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో భాగంగానే ఆమెపై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ క్రమంలో సోమవారం శంషాబాద్ విమానాశ్రయానికి వచ్చిన నందనను ఇమ్మిగ్రేషన్ అధికారులు గుర్తించి, ఎయిర్‌పోర్ట్ పోలీసులకు సమాచారం అందించారు. వారు వెంటనే ఆమెను అదుపులోకి తీసుకుని, కేసు విచారణ చేస్తున్న ఇబ్రహీంపట్నం పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు దర్యాప్తును కొనసాగిస్తున్నారు.



## గ్యాస్ వినియోగదారులకు
## గుడ్‌న్యూస్.. బుకింగ్‌పై కేంద్రం కీలక నిర్ణయం

**గ్రామీణ ప్రాంతాల్లోనూ 25 రోజులకే రీఫిల్ బుకింగ్**

**పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు ఇక ఒకే నిబంధన**

**వెంటనే అమల్లోకి రానున్న కొత్త విధానం**

వంట గ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇక గ్రామీణ ప్రాంతాల్లోనూ 25 రోజులకే ఎల్‌పీజీ సిలిండర్ రీఫిల్ బుక్ చేసుకోవచ్చు. ఇప్పటివరకు అక్కడ 45 రోజుల వ్యవధి ఉండేది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలన్నింటికీ ఇక 25 రోజుల నిబంధనే అమల్లో ఉంటుంది. ఈ మార్పును వెంటనే అమలు చేయాలని ప్రభుత్వ రంగ చమురు సంస్థలను కేంద్రం ఆదేశించింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్), భారత్ పెట్రోలియం (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్) ఈ నిబంధనను అమలు చేయనున్నాయి. రీఫిల్ బుకింగ్‌లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న తేడా ఇక ఉండదు. కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు, పర్యాటక శాఖ సహాయ మంత్రి సురేశ్ గోపీ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. ఎల్‌పీజీ సరఫరా పరిస్థితి మెరుగుపడిందని తెలిపారు. రీఫిల్ బకాయిలు కూడా గణనీయంగా తగ్గాయని చెప్పారు. దీంతో 45 రోజుల నిబంధనను సడలించినట్లు పేర్కొన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎల్‌పీజీ సరఫరాపై ఒత్తిడి పెరిగింది. దీంతో డిమాండ్‌ను నియంత్రించేందుకు పట్టణ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజుల వ్యవధిని కేంద్రం తీసుకొచ్చింది. ఇప్పుడు పరిస్థితి మెరుగుపడటంతో ఆ పరిమితిని తొలగించింది.

## ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దు..
## పోలీసులకు తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు

తెలంగాణ శాసనసభకు వెళ్లే ఎమ్మెల్యేలను అడ్డుకోవద్దని రాష్ట్ర పోలీసులను హైకోర్టు సోమవారం ఆదేశించింది. శాసనసభ్యులు ఏవైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఆ వ్యవహారాన్ని స్పీకర్ చూసుకుంటారని, పోలీసులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని న్యాయస్థానం స్పష్టం చేసింది. అసెంబ్లీ సమీపంలో సోమవారం ఉదయం చోటుచేసుకున్న పరిణామాలను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం, ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉదంతంపై రాష్ట్ర హోం శాఖకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. విచారణలో భాగంగా, మహిళా ఎమ్మెల్యేలపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులను గుర్తించాలని ఆదేశించింది. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను సమర్పించాలని డీజీపీని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. ఉదయం అసెంబ్లీ వద్ద జరిగిన పరిణామాల నేపథ్యంలో హైకోర్టు ఆదేశాలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## నేను స్పీకర్‌ను, చైర్మన్‌ను దూషించలేదు..
## నా మాటలను కాంగ్రెస్ వక్రీకరిస్తోంది: ఎమ్మెల్సీ తాతా మధు

తన గొంతు నొక్కేందుకు యత్నించిన పోలీసు అధికారులపై మాత్రమే తాను ఆగ్రహం వ్యక్తం చేశానన్న మధు అసెంబ్లీ స్పీకర్ ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. మధు చేసిన వ్యాఖ్యలు సరికాదంటూ అధికార పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో తాతా మధు మాట్లాడుతూ... శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిలను ఉద్దేశించి తాను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని, స్పీకర్ స్థానమంటే తనకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో తనపై కాంగ్రెస్ పార్టీ కావాలనే దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల, ప్రజాప్రతినిధుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, తన ప్యాంటు లాగి గొంతు నొక్కేందుకు యత్నించిన పోలీసు అధికారులపై మాత్రమే తాను ఆగ్రహం వ్యక్తం చేశానని, తీవ్ర అసహనంతో అన్న మాటలను స్పీకర్‌కు ఆపాదిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై చర్చించే ధైర్యం, చేతకానితనంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి తప్పుడు ఆరోపణలకు తెరతీసిందని తాతా మధు విమర్శించారు. "పోలీసుల అక్రమాలను ప్రశ్నిస్తే.. దాన్ని స్పీకర్‌ను అవమానించినట్లు చిత్రీకరిస్తూ కాంగ్రెస్ నేతలు శవరాజకీయాలు చేస్తున్నారు. కాంగ్రెస్ నేతల డిమాండ్లకు భయపడేది లేదు" అని తేల్చిచెప్పారు. అధికార ప్రతిపక్షాల మధ్య సాగుతున్న ఈ ఆరోపణలు, సవాల్‌లతో అసెంబ్లీ ప్రాంగణంలో పొలిటికల్ హీట్ మరింత రగిలింది.

## తెలంగాణలో
## 'ఎస్ఐఆర్' గడువు మరోసారి పొడిగింపు

వరకు అవకాశం కల్పించింది. ఈ మేరకు సవరించిన షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేసింది. గతంలో పొడిగించిన షెడ్యూల్ ప్రకారం ఈ గడువు సెప్టెంబర్ 16తో ముగియాల్సి ఉంది. అయితే, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు మరింత సమయం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి వేర్వేరుగా లేఖలు రాశారు. వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం, గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. కొత్త షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 7 వరకు అభ్యంతరాలను స్వీకరించి, వాటిని పరిష్కరించిన అనంతరం నవంబర్ 9వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురించనున్నారు. ఈసీ నిర్ణయంతో కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునే వారికి, అలాగే జాబితాలో తప్పులను సరిదిద్దుకోవాలనుకునే వారికి అదనపు సమయం లభించినట్లయింది.

## జన్వాడ అక్రమ వెంచర్‌పై ఉక్కుపాదం..
## 60 ఎకరాల లేఅవుట్ కూల్చివేత

నిర్ధారించుకున్నారు. అనంతరం రియల్టర్లకు నోటీసులు జారీ చేసి, తహసీల్దార్ ఆదేశాలతో కూల్చివేతలు చేపట్టారు. 111 జీవో పరిధిలో అనుమతులు లేకుండా ఎవరు నిర్మాణాలు చేపట్టినా కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. అక్రమ కట్టడాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అధికారుల చర్యలపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తన పరిధిలోని ఇతర ప్రాంతాల్లోనూ అనధికార నిర్మాణాలపై చర్యలను ముమ్మరం చేసింది. సోమవారం ఒక్కరోజే కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి జోన్లలో కలిపి మొత్తం 16 అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్లు అధికారులు తెలిపారు. మరో 15 నిర్మాణాలను గుర్తించి, ఒకదాన్ని సీజ్ చేసినట్లు వెల్లడించారు.

## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం.. 12 మంది దుర్మరణం

ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. బాఘ్‌పత్ జిల్లాలో సోమవారం తెల్లవారుజామున ప్రయాణికులతో వెళుతున్న ఓ పికప్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ దుర్ఘటనలో 12 మంది అక్కడికక్కడే మృతి చెందగా, పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. రాజస్థాన్ నుంచి 32 మంది ప్రయాణికులతో బదౌన్‌కు బయలుదేరిన పికప్ వాహనం,. సోమవారం అర్ధరాత్రి దాదాపు 12:30 గంటల సమయంలో ఖేక్డా పోలీస్ స్టేషన్ పరిధిలోకి రాగానే ప్రమాదానికి గురైంది. వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను బలంగా ఢీకొట్టడంతో బోల్తా పడింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఖేక్డా, బాఘ్‌పత్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఉన్నత స్థాయి ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదం జరిగిన సమయంలో ప్రయాణికులంతా గాఢ నిద్రలో ఉన్నారని, ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో మేల్కొనేలోపే వాహనం బోల్తా పడిందని క్షతగాత్రులు తెలిపారు. అయితే, వెనుక నుంచి మరో వాహనం ఢీకొట్టడం వల్లే ఈ ప్రమాదం సంభవించిందని డ్రైవర్ పేర్కొంటున్నాడు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మృతుల వివరాలను సేకరిస్తున్నామని, బాధితుల కుటుంబ సభ్యుల సమాచారం కోసం 9454417383 నంబర్‌లో సంప్రదించాలని బాఘ్‌పత్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఈదురుగాలులతో వర్షాలు..
## ఏపీలోని ఈ ప్రాంతాలకు రెడ్ అలర్ట్

ఆంధ్రప్రదేశ్‌లోని నాలుగు కీలక జిల్లాలకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) రెడ్ అలర్ట్ జారీ చేసింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో రాబోయే మూడు గంటల్లో వాతావరణం ఒక్కసారిగా మారనుందని హెచ్చరించింది. ఈ ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఈ మేరకు సోషల్ మీడియా ద్వారా ప్రజలను అప్రమత్తం చేసింది. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఆయా జిల్లాల్లోని పలు ప్రాంతాలపై ప్రభావం అధికంగా ఉండనుందని విపత్తుల సంస్థ పేర్కొంది. ముఖ్యంగా గురజాల, మాచర్ల, గుంటూరు, పిడుగురాళ్ల, నరసరావుపేట, చిలకలూరిపేటతో పాటు వాటి పరిసర ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.

వాయిస్ టుడే

మంగళవారం, సెప్టెంబరు 8, 2026

# వినియోగదారుల సమాఖ్య జాతీయ ప్రతినిధుల సమావేశం..

**వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 07**

వినియోగదారుల సమాఖ్య జాతీయ ప్రతినిధుల సమావేశం శివనగర్ లోని కార్యాలయం లో మురహరి కార్తీక్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో దక్షిణాది రాష్ట్రాల మొగిలిచర్ల చైర్మన్ సుదర్శన్ పాల్గొని మాట్లాడుతూ వరంగల్ మహా నగర పాలక సంస్థ, వరంగల్ జిల్లా కలెక్టర్ మరియు డైరెక్టర్ జెనరల్, ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా లను బాధ్యులను చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ నెంబర్ 27487/2026 ద్వారా తను స్వయంగా వేసిన రిట్ పిటిషన్ కోర్టు విచారణ కు స్వీకరించడం జరిగిందని , కార్పోరేషన్ కౌన్సిల్ అడ్వకేట్ కౌంటర్ రిప్లై కోసం ఒకవారం వాయిదా కోరడం జరిగిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా శివనగర్ ప్రాంతమంతా పెద్దఎత్తున ముంపుకు గురికావడం, 2022 సంవత్సరంలో అప్పటి సిటీ ప్లానర్ వెంకన్న అలాగే ఎ సీ పి సాంబయ్య అందుకు కారణాలుగా ఖమ్మం రోడ్ అగర్తల చెరువును పూడ్చడం , అక్కడ నుండి శివనగర్ మీదుగా అండర్ బ్రిడ్జి వరకు దశాబ్దాలుగా ఉన్నట్టి వరదకాలువ దాదాపు 99 ఫీట్ల వెడల్పు తో ఉన్నట్టి దానిని ఆక్రమించి నిర్మించిన 123 భవనాలను గుర్తించామని వాటిని తొలగించి కాలువను పునరుద్ధరిస్తామని ప్రకటించారు. కానీ అందుకు భిన్నంగా అప్పటి పాలకమండలి అండర్ డ్రైనేజ్ డక్ట్ నిర్మించాలని కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగానికి నడుం బిగించి ఎలాంటి అనుమతులు, ఎక్స్పర్ట్ ఒపీనియన్ రిపోర్టులు లేకుండా కేవలం కాంట్రాక్టర్ -కమీషన్ ప్రాతిపదికన అండర్ డ్రైనేజి డక్ట్ నిర్మాణం ప్రారంభించి పురాతన చారిత్రక ఖిలా వరంగల్ కోట మట్టికట్టను విధ్వంసం చేసి అసంబద్ధంగా, అశాస్త్రీయంగా, ప్రైవేటు భూములను ఆక్రమించి, నిర్మించిన "రిటైనింగ్ వాల్" పూర్తిగా ఇల్లీగల్ అని, ప్రత్యేక రక్షణ విధానంతో రక్షింప బడుతున్న ఖిలావరంగల్ మట్టికట్ట పెద్ద ఎత్తున విధ్వంసం జరిగినట్లు నిర్ధారిస్తూ వెంటనే తొలగించాలని, కట్టకు 100 మీటర్లవరకు ఎలాంటి నిర్మాణం చేయకూడని నేపథ్యం లో నేరుగా కట్టనే ధ్వంసం చేసి నిర్మించిన ఆ "ఇల్లీగల్ నిర్మాణాన్ని తొలగించాలని కేంద్ర పురావస్తు శాఖ ాూహీూూ(ఖఎఎవఅఎవత్ ఖఅ ఋశ్రీఅఝఅశీఅ) ాూష్ ఒవష్ఙఅశీఅ 30ూ ఖఅ 30దీ ప్రకారం తొలగించాలని కార్పోరేషన్ కు నోటీస్ నం.5/2/ఔ+ూ/2025-26/746 తేదీ 05-02-2026 ద్వారా పురావస్తు శాఖ కోరింది. ఇంతకు ముందే అనగా 2023 లైన్ ఔఖీ/మీచీ/ూూ×/2023-24/154 శీట 25-05-2023 ద్వారా కార్పోరేషన్ కమీషనర్ ,సూపరింటెండెంట్ ఇంజనీర్ కు నోటీసులు ఇచ్చింది.అలాగే ఔఖీ/మీచీ/ూూ×/2023-24/255 ద్వారా తిరిగి కమీషనర్ కు నోటీసులు ఇచ్చినా




కార్పోరేషన్ లో మార్పురాలేదు. చివరగా ఔ+ూ/+జుచీ-జూ==జుూ/25-26/వీ/2750, శీట 18-2-26 ద్వారా జిల్లా కలెక్టర్ కు, ఔఖీ/వీ0చీ/ూూ×/25-26/747 శీట 05-02-2026 ద్వారా కమీషనర్ కు నోటీసులు ఇచ్చింది. పురావస్తు శాఖ. ఐతే చిన్న చిన్న కారణాలతో సామాన్యుల మీద విరుచుకు పడే కార్పోరేషన్ ,కలెక్టర్ కార్యాలయాలు , కేంద్ర ప్రభుత్వ సంస్థ నోటీసులు లెక్క చెయ్యక ఇల్లీగల్ పనులు కొనసాగించడం, అక్రమ నిర్మాణాలకు కోట్ల ప్రజాధనం ఖర్చు చెయ్యడం, నగర ముంపుకు కారణాలైన చెరువులు,కుంటలు,వరదకాలువల ఆక్రమణలు తొలగించక పోవడం, ప్రజల సొమ్ము ను ఇటు జీతాలుగా అటు కమీషన్లు గా దోచుకుంటున్న ఈ యంత్రాంగాన్ని నిలదీసి. నగర ప్రజలకు వాస్తవాలు తెలిపి వారిని చైతన్య పరచడమే కాకుండా ఈ ఆక్రమణలు, కార్పోరేషన్ అక్రమాలు చట్టపరంగా కఠిన చర్యలు ఉండేలా ఈ న్యాయ పోరాటం చేస్తున్నట్లు సభ్యులకు వివరించారు. వెంటనే వరద కాలువను పునరుద్ధరించాలని కార్పోరేషన్ ను, ఇల్లీగల్ డక్ట్ రిటైనింగ్ వాల్ ను తొలగించాలని పురావస్తు శాఖని మొగిలిచర్ల సుదర్శన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అడ్వైసర్, రిటైర్డ్ ఇంజనీర్ దిద్ది లక్ష్మినారాయణ, న్యాయ సలహా సభ్యులైన రాయబారపు భిక్షపతి, ఆర్.ఆనంద రావు. బండి అనిల్ కుమార్ , బాలాజీ సమాఖ్య ప్రతినిధులు రావుల రంజిత్, ఫజల్ అహ్మద్, రాజేష్, నాగరాజు, వెంకట్, కుమార్ రావు తదితరులతో ఈ అంశాన్ని నగర ప్రజలకు మరింత చేరువ చెయ్యాలని కోరారు

## స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలకు కాంగ్రెస్ నిరసన

### హసన్‌పర్తిలో ధర్నా, దిష్టిబొమ్మ దహనం

### వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని ఇనగాల డిమాండ్

హనుమకొండ, సెప్టెంబర్ 07(వాయిస్ టుడే): తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు పేర్కొంటున్న అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు హసన్‌పర్తి మండల కేంద్రంలో సోమవారం ధర్నా, దిష్టిబొమ్మ దహనం నిర్వహించారు. మండల అధ్యక్షుడు రేణిగుంట్ల అశోక్, డివిజన్ అధ్యక్షులు నేదునూరి సునీల్, పుట్ట తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తాతా మధు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని స్పీకర్‌కు, ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించాలని కోరారు. తాతా మధుపై పార్టీ పరంగా క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, శాసనసభ గౌరవాన్ని కాపాడేలా వ్యవహరించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బాలమంచ్ అధ్యక్షుడు జిన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కిరణ్, సురేందర్ రెడ్డి, ఐలయ్య, డీసీసీ నాయకులు బుచ్చిరెడ్డి, రవీందర్, మధు, సురేష్, రాజు, వెంకన్న, మహిళా నాయకురాలు పల్లెపు అనూష తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పరిధిలో అక్రమ మైనింగ్ తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం


### గ్రామ నాయకుడు కట్ల శ్రీనివాస్



కొత్తపెల్లి/ కరీంనగర్ రూరల్,సెప్టెంబర్ 07 (వాయిస్ టుడే): కొత్తపల్లి మండలం నాగుల మల్యాల గ్రామ పరిధిలో గల వివిధ మైనింగ్ క్వారీలలో జరుగుతున్న అక్రమ మైనింగ్, బ్లాస్టింగ్ మరియు పొల్యూషన్ వల్ల గ్రామస్థులం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తగు చర్యలు తీసుకోవాలని గ్రామ నాయకులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గ్రామస్థుడు కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పరిధిలోని సంధ్యా గ్రానైట్,శ్రీ బాలాజీ,వెంకటేశ్వర,ఎస్ విజి గ్రానైట్ క్వారీలలో చేపడుతున్న అక్రమ బ్లాస్టింగ్ ద్వారా గ్రామ పరిధిలో ఉన్న ఇంటి నిర్మాణాలకు గోడలకు పగుళు ఏర్పడుతున్నాయి.వ్యవసాయ భూములన్ని మరియు చెరువులు పొల్యూషన్ కు గురి అవుతున్నాయి.ప్రధాన రహదారికి కనీసం ఒక కిలో మీటరు పరిధిని కూడా పాటించడం లేదు,కేవలం 200 మీ॥ పరిధిలో బ్లాస్టింగ్ చేస్తున్నారు.బ్లాస్టింగ్ జరిపే సమయంలో గ్రామానికి ప్రయాణించే సమయంలో రోడ్డుపై వెళ్లే ప్రయాణికులకు, మరియు రోడ్డుపై వెళ్లే స్కూల్ పిల్లలకు బ్లాస్టింగ్ ద్వారా ప్రాణహాణి ఉంది.క్వారీలకు మరియు ఫ్యాక్టరీలకు లోడింగ్ మరియు అన్లోడింగ్ లకు వచ్చే భారీ వాహనాల ద్వారా గ్రామానికి ఎసంబంధించిన అన్ని రోడ్లు పాడయిపోయినాయి.కావున సంబంధిత అధికారులు వెంటనే తనిఖీలు చేసి తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో గడ్డం నరేందర్,చట్టు దేవకర్,కట్ల లక్ష్మణ్, కోల సురేష్,బెకటే మల్లేశం పాల్గొన్నారు.

## వాగ్దేవి కళాశాలలో ఘనంగా ఎన్‌సీసీ విద్యార్థుల ఎంపికలు

### ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, శారీరక దృఢత్వం, దేశభక్తి, ఎన్‌సీసీ అధికారి బి. పవన్ కళ్యాణ్



హనుమకొండ, సెప్టెంబర్ 07(వాయిస్ టుడే): వాగ్దేవి కళాశాలలో ఎన్‌సీసీ విద్యార్థుల ఎంపిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వాగ్దేవి ఇంజనీరింగ్ కాలేజీ, వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌కు చెందిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సుమారు 500 మంది ఈ ఎంపికల్లో పాల్గొన్నారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా హైట్ కొలత, పరుగు, సిట్‌అప్స్ తదితర శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించి అర్హత సాధించిన విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాన్ని 1(టి) సీటీఆర్‌ఎన్‌సీసీ బెటాలియన్ సీఓ కర్నల్ పి.పి. కిషోర్, ఏఓ కర్నల్ విజయ్ కుమార్, పీఐ స్టాఫ్ మొహమ్మద్ ఆరిఫ్, మైతి సార్‌లు పర్యవేక్షించారు. కళాశాల డైరెక్టర్ సీహెచ్. వాణిదేవి, ప్రిన్సిపాల్ డాక్టర్ శశిధర్, డాక్టర్ కే. ప్రకాశ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపతి రావు పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఎన్‌సీసీ అధికారి బి. పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, శారీరక దృఢత్వం, దేశభక్తి పెంపొందుతాయని తెలిపారు. లెఫ్టినెంట్ ఎం. అనిల్ కుమార్ ఎంపిక ప్రక్రియలో సహకరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో కళాశాల ప్రాంగణంలో సందడి నెలకొంది.

## పోచమ్మ తల్లి బోనాల్లో దాస్యం వినయ్ భాస్కర్ ప్రత్యేక పూజలు

### కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్న మాజీ చీఫ్ విప్

### పాలారం బండిని ప్రారంభించిన దాస్యం విజయ్ భాస్కర్

### ప్రజల సుఖసంతోషాలు, రైతుల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు



హనుమకొండ, సెప్టెంబరు 06 (వాయిస్ టుడే): నగరంలోని వడ్డేపల్లిలో ఆదివారం బోనాల పండుగ దాస్యం కుటుంబం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకులు దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, స్థానికులు, భక్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులకు మంచి పంటలు పండాలని అమ్మవారిని ప్రార్థించారు.

**పాలారం బండికి ప్రత్యేక పూజలు..**

వడ్డేపల్లి బోనాల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన పాలారం బండిని దాస్యం వినయ్ భాస్కర్ సోదరుడు, మాజీ కార్పొరేటర్ విజయ్ భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలకు బోనాల పండుగ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల జీవన విధానం, ఆధ్యాత్మిక విశ్వాసాలు, సంస్కృతి, సంప్రదాయాలతో బోనాల పండుగకు విడదీయరాని అనుబంధం ఉందన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కాపాడుకుంటూ భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమన్నారు.

**భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు..**

వడ్డేపల్లి పోచమ్మ తల్లి బోనాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు చేపట్టిన ఏర్పాట్లను దాస్యం వినయ్ భాస్కర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆలయ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అసెంబ్లీకి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అడ్డుకోవడంపై నిరసన

### హనుమకొండ చౌరస్తాలో బీఆర్ఎస్ రాస్తారోకో, దిష్టిబొమ్మ దహనం

### దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో భారీ ఆందోళన

### ఆందోళన అనంతరం దాస్యం వినయ్ భాస్కర్‌తో పాటు నేతలు, కార్యకర్తల అరెస్టు

హనుమకొండ, సెప్టెంబర్ 07(వాయిస్ టుడే): బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రాకుండా ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ పార్టీ పిలుపు మేరకు హనుమకొండ చౌరస్తాలో మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి. తొలుత నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ తీరుకు నిరసనగా దిష్టిబొమ్మను దహనం చేశారు. దిష్టిబొమ్మ దహనం అనంతరం కూడా బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి నిరసన కొనసాగించడంతో హనుమకొండ చౌరస్తాలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో పోలీసులు ఆందోళనకారులను అక్కడి నుంచి తరలించే చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ముందుగా మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలను కూడా పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారందరినీ హనుమకొండ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా దాస్యం



వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతిపక్ష ప్రజాప్రతినిధులకు అసెంబ్లీలో ప్రజా సమస్యలను ప్రస్తావించే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను సభకు దూరంగా ఉంచే చర్యలను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాజీపేట రైల్వే సంఘ్‌లో చేరికలు


### ఎస్సీఆర్ ఎంప్లాయిస్ సంఘ్‌లో చేరిన రైల్వే ఉద్యోగులు

### కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడి

కాజీపేట, సెప్టెంబర్ 07(వాయిస్ టుడే): సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ తొలి డివిజనల్ కౌన్సిల్ సమావేశాలు సోమవారం సికింద్రాబాద్‌లో ప్రారంభమయ్యాయి. సమావేశానికి కాజీపేటకు చెందిన ఆరు బ్రాంచ్‌ల సెక్రటరీలు, చైర్మన్లు, డివిజన్ నాయకులు హాజరై రైల్వే కార్మికుల సమస్యలు, సంఘ్ అందిస్తున్న సేవలపై చర్చించారు. ఈ సందర్భంగా కాజీపేట మెయిల్ ఎక్స్‌ప్రెస్ లోకో పైలట్, ఎస్సీ--ఎస్టీ అసోసియేషన్ నాయకుడు బాదావత్ బద్రు, సిగ్నల్ అండ్ టెలికాం విభాగం టెక్నీషియన్-1, మజ్దూర్ యూనియన్ టెక్నికల్ బ్రాంచ్ మాజీ యూత్ అధ్యక్షుడు ముత్యాల విజయ్ కుమార్ ఎంప్లాయిస్ సంఘ్‌లో చేరారు. రాఘవయ్య ఆధ్వర్యంలో, ప్రభురాజ్ నాయకత్వంలో సంఘ్ కార్మికుల కోసం చేస్తున్న సేవలకు ఆకర్షితులై చేరినట్లు వారు తెలిపారు. భవిష్యత్తులో కార్మికుల సేవలో భాగస్వాములవుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ డి.వి. రామకృష్ణ, డివిజనల్ ప్రెసిడెంట్ కొత్త మురళీకృష్ణ, డిప్యూటీ డివిజన్ సెక్రటరీ దిలీప్, కేంద్ర కార్యవర్గ సభ్యులు వెంకట్ నారాయణ, మధుసూదన్ రావు, లోకో రన్నింగ్ సెక్రటరీ పాక రాజ్ కుమార్, లోకో షెడ్ సెక్రటరీ బల్విందర్, సీఎండబ్ల్యూ సెక్రటరీ అభిలాష్, ఆపరేటింగ్ సెక్రటరీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## కార్మికులను బెదిరిస్తున్న సీఎస్సీ హెల్త్ కేర్ పై కలెక్టర్ కు ఫిర్యాదు.



రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 7(వాయిస్ టుడే): కార్మికుల ఇష్టానికి విరుద్ధం గా రక్త నమూనాలు సేకరిస్తూ, శాంపిల్స్ ఇవ్వకపోతే లేబర్ కార్డు రద్దు చేస్తామని బెదిరిస్తున్నట్లు ఆరోపిస్తూ సీఎస్సీ హెల్త్ కేర్ సంస్థ పై రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కు సోమవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భం గా ఫిర్యాదుదారులు మాట్లాడుతూ, కార్మికులకు అవసరం లేకున్నా, వారి అనుమతి లేకుండా వారు పని చేస్తున్న ప్రాంతాలకే వెళ్లి బ్లడ్ శాంపిల్స్ సేకరిస్తున్నారని ఆరోపించారు. రక్త నమూనాలు ఇవ్వకపోతే లేబర్ కార్డు రద్దు అవుతుందని బెదిరిస్తూ కార్మికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా, డాక్టర్ అందు బాటు లో లేకపోయినా, తగిన అనుభవం కలిగిన సిబ్బంది లేక పోయినా రక్త నమూనాలు సేకరిస్తున్నారని ఆరోపించారు. శాంపిల్స్ సేకరించిన అనంతరం కార్మికులకు సంబంధిత వైద్య పరీక్షల రిపోర్టులు అందించడం లేదని, రిపోర్టుల కోసం ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడు తున్నా రని ఫిర్యాదు లో పేర్కొన్నారు. కార్మికులపై ఒత్తిడి, బెదిరింపు లకు పాల్పడుతున్నట్లు ఆరోపణ లు ఎదుర్కొంటున్న సీఎస్సీ హెల్త్ కేర్ సంస్థ వ్యవహారం పై సమగ్ర విచారణ జరిపి, బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏఐఎఫ్‌టీ యూ న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమిశెట్టి దశరథం, గుజ్జ దేవదాస్, సీపీఐ పట్టణ కార్యదర్శి పంతం రవి, సలేంద్రి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్య ల పరిష్కారమే లక్ష్యం గా గ్రీవెన్స్ డే కార్యక్రమం.

### గ్రీవెన్స్ డే కార్యక్రమం లో 33 ఫిర్యాదులు స్వీకరణ : జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.



రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ 07 (వాయిస్ టుడే):ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్య ల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 33 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిం చాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందు పరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్య లను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

వాయిస్ టుడే
మంగళవారం, సెప్టెంబరు 8, 2026

# ప్రతిపక్ష ఎమ్మెల్యే లను అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య !

**(భద్రాచలం, సెప్టెంబర్ 07 )**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి చీకటి రోజని, ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని బి ఆర్ ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామకృష్ణ అన్నారు. ప్రభుత్వ చర్యను వారు తీవ్రంగా ఖండించారు ప్రభుత్వ వైఖరి నీ ఖండిస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్ లో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై పోలీసులతో దాడులు చేయించడం అప్రజాస్వామికమని వారు మండిపడ్డారు. ప్రజల తరఫున ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. "ఇచ్చిన హామీలు అమలు చేయమని అడిగితే భౌతిక దాడులకు పాల్పడటం ఏంటి?" అని వారు ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ప్రశ్నించే ప్రతిపక్షాలపై దాడులు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ దుర్మార్గపు వైఖరికి నిదర్శనమని అన్నారు. స్వయంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నల్ల చొక్కా ధరించి పార్లమెంట్‌కు వెళ్లవచ్చు, కానీ అదే ప్రజాస్వామ్య హక్కును వినియోగిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల చొక్కాలు ధరించి అసెంబ్లీకి రావద్దా? అని వారు ప్రశ్నించారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులు చేసిన పోలీసు అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని



ప్రతిపక్షాల గొంతు నొక్కడం, ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడం మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హితవు పలికారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలి.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి. ప్రజల హక్కుల కోసం, ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## వినాయక చవితి ప్రెస్ మీట్ డిఎస్పి ఎన్ ఎస్ మూర్తి.



శ్రీకాళహస్తి(వాయిస్ టుడే)సెప్టెంబర్ 07. శ్రీకాళహస్తి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు డిఎస్పిఎన్ఎస్ మూర్తి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఈనెల 14వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించే వినాయక చవితి ఏర్పాట్లకు ప్రతి ఒక్కరు సంసిద్ధమవుతున్నార,నివినాయక చవితి ఉత్సవాల గణేష్ మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్‌లో మండపాల అనుమతి కోసం మీరు ఏపీ గణేష్ ఉత్సవ పోర్టల్ వెబ్‌సైట్‌ను ఉచితంగా నమోదు చేసుకోవాలని తెలియజేశారు,రానున్న లోకల్ బాడీ ఎలక్షన్ల ప్రక్రియ పరారంభమవడంతో ప్రతి చోట్ల పోలీసులు అప్రమత్తంగా ఉన్నామని ఎక్కడ ఎటువంటి రాజకీయ గొడవలు గాని ఇతరత్రా గొడవలు జరగకుండా ఆయా ఆలయ కమిటీ సభ్యులు తగు జాగ్రత్త తీసుకోవాలని తెలియజేశారు, నిమజ్జనం చేసే రూట్ మ్యాప్ ను పోలీసులు ముందుగానే తెలియజేస్తే తగ్గుతమైన బందోబస్తు కల్పిస్తామన్నారు, వినాయక చవితి నందు డీజెలకు పూర్తిగా అనుమతి ఇవ్వటం లేదని డీజేలు పెడితే వారిపై తమ విధమైన చర్యలు తీసుకుంటామన్నారు, ప్రతి ఒక్కరూ ప్రశాంతమైన వాతావరణంలో మట్టి గణపతిని పూజించి వినాయక చవితి ప్రశాంతపు వాతావరణం లో నిర్వహించుకోవాలని తెలియజేశారు,వినాయక చవితి కమిటీ సభ్యులు వారికి సంబంధించిన వివరాలను పోలీస్ స్టేషన్లో తెలియజేస్తే వారికి కావలసిన బందోబస్తుతో పాటు తగ విధమైన భద్రతా సౌకర్యం కల్పిస్తామని తద్వారా ఎక్కడ ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఆధ్యాత్మిక వాతావరణంలో వినాయక చవితి చేసుకోవచ్చని ఈ సందర్భంగా వినాయక చవితి కమిటీ సభ్యులకు తెలియజేశారు.

## మాజీ మంత్రుల అక్రమ అరెస్టుకు నిరసనగా మాడుగులపల్లిలో బీఆర్ఎస్ రాస్తారోకో

మాడుగులపల్లి సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే ) మాజీ మంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలు గుంతకండ్ల జగదీష్ రెడ్డి, తన్నీరు హరీష్ రావుల అక్రమ అరెస్టుకు నిరసనగా మాడుగులపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య ఆధ్వర్యంలో సోమావారం భారీ రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా పాలుట్ల బాబయ్య మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు నాయకులను అరెస్టు చేయడంపై దృష్టి పెట్టడం కాకుండా, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల ఆరు గ్యారెంటీలు ప్రకారం , నియామకాలు ఇస్తూ సక్రమంగా పాలన సాగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు , నిమ్మల నవీన్ రెడ్డి, నకరేకంటి రాబర్ట్ కందిమల్ల నరేందర్ రెడ్డి, జేరిపోతుల రాములు గౌడ్, పోకల రాజు, మారుతి వెంకటరెడ్డి, కాసిం, గోవింద్ రెడ్డి, ఏడుకొండలు, శ్రీనివాసు, చంటి,, సైదులు, రామకృష్ణ, అంజయ్య, శ్యాంసుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు నిరసన తెలుపుతున్న సమయంలో మాడుగులపల్లి పోలీసులు జోక్యం చేసుకుని నాయకులను పక్కకు తొలగించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి. విఠల్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 07 నిర్మల్ జిల్లా:తానూరు రు మండలంలోని అంగిర్గా గ్రామంలో సంగీత సాయి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియడం జరిగింది. మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ రెండవ దశలో కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ప్రక్రియ జరుగుతుందని ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టి ఇయ డమే ప్రజా ప్రభుత్వ సంకల్పం అని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు మన ప్రియతమ ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ రేవంత్ రెడ్డి కి మరియు గృహ నిర్మాణ రెవెన్యూ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి గౌరవనీయులు శ్రీ జూపల్లి కృష్ణారావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి. విఠల్ రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోశెట్టి, మాజీ సర్పంచ్ బాలాజీ,బాబూరావు, సిద్ధార్థ,భూమన్న, మాజీ ఉపసర్పంచ్ గంగాధర్, లక్ష్మణ్,మాధవ్ రావు పటేల్,ఆనందరావు పటేల్,భూమన్న యోగేష్, గంగారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

## ఆర్ గ్యారంటీలను అమలు చేయాలి, 420 హామీలను వెంటనే పరిష్కరించాలి



నల్లగొండ సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే) కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై సోమవారం ఆరవ రోజు బీఆర్ఎస్ నల్గొండ ఇంచార్జ్ కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 100మందికి పైగా పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు జరపాలని. 420 హామీలను పరిష్కరించాలని... వెయ్యి రోజుల పాలన ముగిసినప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ప్రవర్తిస్తుందని.. వెంటనే అన్ని హామీలను అమలు చేయాలని లేకుంటే ప్రజాక్షేత్రంలో ప్రజా ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు..అంతకు ముందు కలెక్టర్ కార్యాలయం ముందు.. అసంబ్లీ ముందు బిఆర్ఎస్ ఎమ్మెల్యే లను పోలీసులు అడ్డుకోవడం.. హరీష్ రావు పై,మహిళా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పై పోలీసుల దాష్టికం పై పెద్ద ఎత్తున.. నిరసన వ్యక్తం చేస్తూ.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ చైర్మన్ చీరా పంకజ్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి,రెగట్టే మల్లిఖార్జున రెడ్డి నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్ మైనం శ్రీనివాస్, జమాల్ ఖాద్రి, నగర పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, మారగోని గణేష్ బాణావత్ దీప్లా, గోపగోని స్వాతి రాజశేఖర్,దొడ్డి రమేష్ పెరిక యాదయ్య పేర్ల అశోక్ రత్నగిరి శ్రీనివాస్ కుందూరి ప్రవీణ్ రెడ్డి మాజీ ఎంపీపీ బొజ్జ వెంకన్న, రావుల శ్రీనివాసరెడ్డి, పల్లె రంజిత్, పిన్నపు రెడ్డి మధుసూదన్ రెడ్డి గంజి రాజేందర్,మాతంగి అమర్ పెరిక కరణ్ జయరాజ్, దండంపెల్లి సత్తయ్య, రాపోలు వెంకటేశ్వర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నార.

# స్వచ్ఛ వాయు సర్వేక్షణలో నల్గొండకు జాతీయ స్థాయి గుర్తింపు.

### ఎన్ సి ఏ పి వార్డు స్థాయి స్వచ్ఛ వాయు సర్వేక్షణ--2026లో కేటగిరీ--3లో 2వ ర్యాంక్.

### అవార్డుతో పాటు రూ.20 లక్షల నగదు బహుమతి

నల్లగొండ నెంబర్ 7( వాయిస్ టుడే ప్రతినిధి ) నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక గుర్తింపు సాధించింది. కేంద్ర పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ లో భాగంగా నిర్వహించిన వార్డు స్థాయి స్వచ్ఛ వాయు సర్వేక్షణ--2026 లో దేశవ్యాప్తంగా 130 పట్టణ స్థానిక సంస్థలు పాల్గొనగా, నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ నంబర్--16 కేటగిరీ--3లో జాతీయ స్థాయిలో 2వ ర్యాంక్ సాధించింది. ఈ సందర్భంగా రూ. 20 లక్షల నగదు బహుమతితో కూడిన అవార్డును నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బి. వంశీకృష్ణ, వార్డు నంబర్--16 కార్పొరేటర్ పెరిక స్వాతి స్వీకరించారు. సెప్టెంబర్ 7న న్యూఢిల్లీలోని ఇందిరా పర్యావరణ భవన్‌లో గంగా ఆడిటోరియంలో జరిగిన స్వచ్ఛ వాయు దివస్--2026 కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ చైర్‌పర్సన్ జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ, ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కమిషన్ చైర్‌పర్సన్ రాజేష్ వర్మ, కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి తన్మయ్ కుమార్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్స్ అండ్ స్పెషల్ సెక్రటరీ సుశీల్ కుమార్ అవస్థి, అదనపు కార్యదర్శి ఆశుతోష్ అగ్నిహోత్రి, అదనపు కార్యదర్శి మరియు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్‌పర్సన్ డా. అమందీప్ తదితరులు హాజరయ్యారు.ఎన్సిఏపి లో భాగంగా నిర్వహించిన సర్వేక్షణలో గాలి నాణ్యత మెరుగుదల, రహదారి దుమ్ము నియంత్రణ, ఘన వ్యర్థాల నిర్వహణ, పచ్చదనం పెంపు, ప్రజల్లో అవగాహన వంటి అంశాలపై పట్టణ స్థాయిలో చేపట్టిన చర్యలను పరిగణనలోకి తీసుకున్నారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జంక్షన్ల అభివృద్ధి, ఈవీ



ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు, బ్లాక్ ప్లాంటేషన్, ట్రాఫిక్ కారిడార్లలో పచ్చదనం పెంపు, గార్బేజ్ వల్నరబుల్ పాయింట్ల రూపాంతరం, మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ ప్లాంట్ వంటి చర్యలను చేపట్టింది. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "ఈ జాతీయ స్థాయి అవార్డు నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌కు గర్వకారణం. నల్గొండ ఎమ్మెల్యే,రోడ్లు--భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహాయ సహకారాలతో నల్గొండ నగర అభివృద్ధికి మరింత వేగం తీసుకువచ్చి, అన్ని డివిజన్లలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక పట్టణ సౌకర్యాలు కల్పిస్తూ నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్--1 కార్పొరేషన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తాం" అని మేయర్ తెలిపారు. కమిషనర్ బి. వంశీకృష్ణ మాట్లాడుతూ "మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారం, మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మార్గదర్శకత్వంలో నల్గొండ నగరానికి మరింత మెరుగైన పట్టణ మౌలిక వసతులు, ఆధునిక పౌర సౌకర్యాలు, పరిశుభ్రమైన పరిసరాలు, పచ్చదనం, సమర్థవంతమైన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను అందించే దిశగా చర్యలు కొనసాగిస్తాం. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన నల్గొండ నిర్మాణానికి మరింత సమన్వయంతో పనిచేస్తాం" అని కమిషనర్ తెలిపారు. కేటగిరీ--3లో జాతీయ స్థాయిలో సాధించిన 2వ ర్యాంక్‌తో పాటు రూ. 20 లక్షల నగదు బహుమతితో లభించిన ఈ అవార్డు నల్గొండ నగర అభివృద్ధి ప్రస్థానంలో మరో కీలక మైలురాయిగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు.

## మహాలక్ష్మి పథకం కింద 12వేల కోట్లు లబ్ది...

**మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట...**

**ఉచిత ఆర్టీసీ ప్రయాణం పై మంత్రి వాకిటి శ్రీహరి గారికి మహిళల ధన్యవాదాలు...**

**మక్తల్ సెప్టెంబర్ 07 వాయిస్ టుడే ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించి రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా 12 వేల 167 కోట్లు లబ్ది పొందారని, ఈ సందర్భంగా మహిళలు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి గారి తోపాటు కాంగ్రెస్ ప్రభుత్వ నేతలకు ధన్యవాదాలు తెలిపారు. మత్తు వదలండి నిజం తెలుసుకోండి కార్యక్రమంలో భాగంగా... సోమవారం మక్తల్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద మహిళలతో కాంగ్రెస్ నాయకులు ముఖాముఖి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ... ఉచిత బస్సు ప్రయాణం నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. రెండున్నర ఏళ్లలో ఏకంగా 12 వేల కోట్లు మహిళలు లబ్ది పొందారని, ఇటు ఆర్టీసీ సంస్థ సైతం నష్టాల నుంచి తేరుకుని లాభాల్లో వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హనుమంతు, పట్టణ అధ్యక్షులు ఏ .రవికుమార్ మున్సిపల్ సభ్యులు సరిత గోవిందరావు, శ్రీ విద్యా నీల గౌడ్, మంజూరు ఇలాహి, శంకర్ , మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వల్లంపల్లి లక్ష్మణ్ , శంషుద్దీన్, హుస్సాముద్దీన్, నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులు సాయి ఫైనాన్స్ శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మమ్మద్ ఫయాజ్ ,ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గం అధ్యక్షులు మొహమ్మద్ అఫ్రోజ్, ఉపర్పల్లి లింగారెడ్డి, బహదూర్ ,ఫిరోజ్, తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల పేరుతో డబ్బులు వసులు చేసిన ఎమ్మెల్యే సి సి కళ్యాణ్ అరెస్ట్ : డీఎస్పీ అరుణ్ కుమార్.

**( భద్రాచలం, సెప్టెంబర్ 07).**

రెవిన్యూ డిపార్టుమెంటు లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తు భద్రాచలం ఎమ్మెల్యే వద్ద క్యాంప్ క్లర్క్ గా ఉన్న కోర్ల కళ్యాణ్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్ కు తరలించారు. పోలీసులు సోమవారం విడుదల చేసిన ప్రకటన లో వివరాలు ఇలా ఉన్నాయి. కళ్యాణ్ గత కొంత కాలంగా భద్రాచలం, మణుగూరు, పాల్వంచ, ఇల్లందు, చర్ల, దుమ్ముగూడెం, వాజేడు, బూర్గంపాడు, మరియు వివిధ ప్రాంతాలలో నివసించే నిరుద్యోగుల నుండి బీటీపీఎస్ మణుగూరు , ఐటీసీ సారపాక కంపినిలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని 54 మందికి మాయ మాటలు చెప్పి వారి వద్ద నుండి సుమారు 8 కోట్ల వరకు డబ్బులు వసూలు చేసి వారికీ ఎటువంటి ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసిన విషయంలో భద్రాచలంకు చెందిన రాయల శ్రీను పిర్యాదు ఇవ్వగా అతని పిర్యాదు మేరకు భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ నందు గత పది రోజుల క్రితం కేసు నమోదు చేసి కోర్ల కళ్యాణ్ ను భద్రాచలంలో అదుపులోకి తీసుకొని విచారించినట్లు తెలిపారు. కళ్యాణ్ గత కొంత కాలంగా ఆన్లైన్ నందు క్రికెట్ బెట్టింగ్ కు అలవాటు పడి ఎక్కువ మొత్తంలో డబ్బులు పోగొట్టుకున్నాడని తేలింది. ఈ బెట్టింగ్ కోసం అతను తనకు తెలిసిన వారి వద్ద నుండి ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేసి ఆ డబ్బులు అన్నింటిని కూడా ఆన్లైన్ బెట్టింగ్ లో పోగొట్టుకున్నాన్నని తన నేరాన్ని అంగీకరించగా, అతనిని సోమవారం భద్రాచలం మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి మేజిస్ట్రేట్ ఉత్తర్వుల ప్రకారం కోర్ల కళ్యాణ్ ను రిమాండ్ కు తరలించారు. కళ్యాణ్ పై వివిధ ప్రాంతాలలో కేసులు నమోదు చేసారు. ఈ సందర్భంగా భద్రాచలం డీఎస్పీ యం. అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తులు ఉద్యోగం ఇప్పిస్తామని నిరుద్యోగులను నమ్మించి, వారి నుంచి డబ్బులు తీసుకుని మోసం చేస్తున్న వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి సమాచారం ఎవరికైనా




తెలిసినట్లయితే వెంటనే పోలీస్ వారికీ తెలియజేయాలి అని, మరియు ప్రజలు ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, బెట్టింగ్ యాప్‌లు, అక్రమ ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆశతో ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు ఆకర్షితులై అనేక మంది తమ కష్టార్జిత డబ్బును కోల్పోతున్నారని, బెట్టింగ్‌లో నష్టపోయిన మొత్తాన్ని తిరిగి సంపాదించాలనే ప్రయత్నంలో మరింత డబ్బు పెట్టి ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని, ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు లేదా అనధికారిక బెట్టింగ్ ప్లాట్‌ఫారమ్‌లలో డబ్బులు పెట్టుబడి పెట్టవద్దని పోలీసులు సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింకులు, యాప్‌లు, సోషల్ మీడియా ప్రకటనలను నమ్మవద్దని తెలిపారు. ఎవరైనా ఆన్‌లైన్ బెట్టింగ్ పేరుతో మోసానికి పాల్పడినా, అనుమానాస్పద లింకులు లేదా యాప్‌ల ద్వారా డబ్బులు డిపాజిట్ చేయమని కోరినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# క్రీడాకారుల భవిష్యత్తుకు అండగా ఉంటా: ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే)**

వనస్థలిపురం స్కేటింగ్ రింక్‌కు చెందిన రోలర్ హాకీ, ఇన్‌లైన్ హాకీ క్రీడాకారుల తల్లిదండ్రులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని కలిసి తెలంగాణ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ల అఫిలియేషన్ సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రెండు అసోసియేషన్లకు సాయ్ అఫిలియేషన్ నిలిచిపోవడంతో జాతీయ స్థాయి ఎంపికలు ఆలస్యం అవుతున్నాయని, దీనివల్ల తమ పిల్లల క్రీడా భవిష్యత్తు ఇబ్బందుల్లో పడుతోందని తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు వివరించారు. సమస్యపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఈ అంశంపై క్రీడల శాఖ మంత్రి శ్రీహరి మాట్లాడి, రెండు అసోసియేషన్లను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమస్యకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అసోసియేషన్లు ఏకతాటిపైకి రాకపోయినా, రాబోయే 64వ జాతీయ స్థాయి పోటీల్లో క్రీడాకారులకు ఎలాంటి నష్టం జరగకుండా సాయ్ ఎస్ఏటి ఆధ్వర్యంలో ట్రయల్స్ నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. "క్రీడాకారుల భవిష్యత్తే నా మొదటి ప్రాధాన్యత. వారికి ఎలాంటి అన్యాయం జరగకుండా అండగా ఉంటాను" అని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తమ పిల్లల భవిష్యత్తుకు భరోసా కల్పించినందుకు రోలర్ హాకీ, ఇన్‌లైన్ హాకీ క్రీడాకారుల తల్లిదండ్రులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి హృదయపూర్వక




కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టంగుటూరి నాగరాజు, కిరణ్ కుమార్, సునీల్, లింగారెడ్డి, ప్రియదర్శిని, దర్శిని, సుమ, స్నేహ, దీప్తి, హరిత, రజని, శివ, నరేష్, హరీష్, బాలరాజు, మధు, హరి, చందన్, శరత్, రాఘవేంద్ర, సీనియర్ ప్లేయర్ ముస్తఫా, అహ్మద్, శివం, సౌరవ్ మాలిక్, సంతోష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

## కుంటాలలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ కోసం 9 కోట్ల రూపాయల నిధులు

**మోడల్ స్కూల్ ను అప్డేట్ చేస్తూ పబ్లిక్ స్కూల్ గా మార్పు**

**వివరాలు వెల్లడించిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 07



నిర్మల్ జిల్లా:కుంటాల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ను అప్ గ్రేడ్ చేస్తూ తెలంగాణ పబ్లిక్ స్కూల్ గా మార్చి ప్రభుత్వం జీవో విడుదల చేయడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ తెలియజేశారు. ప్రభుత్వం జీవో విడుదల చేస్తూ పబ్లిక్ స్కూల్ మార్పు కోసం 9 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నిధులతో అదనపు తరగతుల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, ఇతరాత్ర సౌకర్యాలను మెరుగుపరచనున్నట్లు చెప్పారు. విద్యార్థులు ప్రైమరీ నుండి ఇంటర్ వరకు ఇక్కడే చదువుకోవచ్చని పబ్లిక్ స్కూల్ ఏర్పాటు మూలంగా విద్యార్థులకు మరింత మెరుగైన సౌకర్యాలు అందుతాయి అన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి కి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు.

## డా. పెరుక రాజుకు 'సర్వేపల్లి రాధాకృష్ణ సాహితీ అనువాద పురస్కారం--2026'



భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని కళా సాంస్కృతిక ఫౌండేషన్, మన సినిమా చాంబర్ తెలంగాణ, నవభారత్ సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పురస్కార ప్రదానోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ జాతీయ కవి, రచయిత, విమర్శకుడు, అనువాదకుడు, బహుభాషావేత్త డా. పెరుక రాజుకు ప్రతిష్ఠాత్మక 'సర్వేపల్లి రాధాకృష్ణ సాహితీ అనువాద పురస్కారం--2026'ను ప్రదానం చేశారు. భారతీయ భాషల మధ్య సాహిత్య భావాలను, సంస్కృతులను అనుసంధానిస్తూ ఆయన చేస్తున్న విశిష్ట అనువాద సేవలకు, సామాజిక స్పృహతో కూడిన సాహిత్య కృషికి గుర్తింపుగా ఈ పురస్కారంతో సత్కరించారు.

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ పి. మురళీకృష్ణకు ఘన సన్మానం

**అవార్డు నగదు రూ.10 వేలు మెరిట్ స్కాలర్‌షిప్ ఫండ్‌కు విరాళం**

సదాశివపేట, సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నుంచి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సదాశివపేట ఆర్థికశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. మురళీకృష్ణను కళాశాల అధ్యాపక, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బంగ్లా భారతి మాట్లాడుతూ కళాశాల విద్యా, సమగ్ర అభివృద్ధికి డాక్టర్ మురళీకృష్ణ అందించిన సేవలను అభినందించారు. సంస్థ అభివృద్ధికి ఆయన చేసిన కృషి, అంకితభావాన్ని గుర్తు చేస్తూ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం పట్ల అభినందనలు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో పాటు అందుకున్న రూ.10 వేల నగదు బహుమతిని డాక్టర్ మురళీకృష్ణ కళాశాల మెరిట్ స్కాలర్‌షిప్ ఫండ్‌కు విరాళంగా అందజేశారు. ప్రతిభావంతులైన విద్యార్థుల ప్రయోజనం కోసం అవార్డు నగదును విరాళంగా ఇవ్వడం అభినందనీయమైన, స్ఫూర్తిదాయకమైన చర్య అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ కళాశాల కుటుంబం అందించిన సన్మానం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తన సేవా కాలం తన విద్యా జీవితంలో ఎంతో ముఖ్యమైన, మరపురాని దశగా నిలిచిందన్నారు. కళాశాలలో పనిచేస్తున్న సమయంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పొందడంతో పాటు



తెలంగాణ ప్రభుత్వం నుంచి రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడం తనకు గర్వకారణమన్నారు. సంస్థకు తన వంతుగా ఏదైనా చేయాలనే ఉద్దేశంతోనే అవార్డు నగదు రూ.10 వేలను మెరిట్ స్కాలర్‌షిప్ ఫండ్‌కు అందించినట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్యా, వృత్తిపరమైన రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు డాక్టర్ మురళీకృష్ణను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

## బౌరంపేట్ లోని అసైన్మెంట్ స్థలం సర్వేనెంబర్ 472 లో దళితులకు హక్కులు కల్పించాలని బౌరంపేట మాజీ సర్పంచ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు కొమ్ము మంగమ్మ డిమాండ్ చేశారు.

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 07(వాయిస్ టుడే )**

**అసైన్మెంట్ స్థలంలో దళితులకు హక్కు కల్పించాలి--కొమ్ము మంగమ్మ**




బౌరంపేట్ లోని అసైన్మెంట్ స్థలం సర్వేనెంబర్ 472 లో దళితులకు హక్కులు కల్పించాలని బౌరంపేట మాజీ సర్పంచ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు కొమ్ము మంగమ్మ డిమాండ్ చేశారు. సోమవారం ఆమె బౌరంపేట దళితులతో కలిసి దుండిగల్ గండి మైసమ్మ మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేనెంబర్ 472లో గత 75 సంవత్సరాలుగా దళితులు వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం దళితులకు ఎలాంటి పునరావాసం కల్పించకుండానే 32 ఎకరాల స్థలాన్ని తిరిగి తమ ఆధీనంలోకి తీసుకుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా సుమారు 100 దళిత కుటుంబాలు జీవనోపాధికరువై ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె వివరించారు. రాష్ట్రంలో మిగతా వర్గాలకు ఒకరకంగా, దళితులకు మరోరకంగా ప్రభుత్వాలు వ్యవహరించడం సిగ్గుచేటైన విషయమని ఆమె విమర్శించారు. పక్కనే ఉన్న దుండిగల్లో అసైన్మెంట్ స్థలం తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటున్నప్పుడు ప్రతి ఎకరాకు 700 గజాల అభివృద్ధి చేసిన ప్రభుత్వ స్థలాన్ని అసైనీలకు ఇస్తున్నారని అలాగే బౌరంపేట దళితులకు కూడా స్థలం కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నాకు దిగిన దళితులు తమకు న్యాయం చేయాలంటూ ప్ల కార్డులను ప్రదర్శించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం మండల తహసీల్దార్ రాజేశ్వర్ రెడ్డి కి దళితులు వినతి పత్రాన్ని అందించారు. ప్రభుత్వ భూమిని తిరిగి తీసుకునేటప్పుడు అంతవరకు ఆ భూమిపై ఆధారపడి వ్యవసాయం చేసి న కుటుంబాలకు న్యాయం చేయాలని తహసిల్దార్ ను అభ్యర్థించారు. విషయాన్ని జిల్లా కలెక్టర్కు నివేదిస్తామని తహసిల్దార్ వారికి హామీ ఇచ్చారు. ధర్నా కార్యక్రమంలో దళిత నేతలు దప్పు కృష్ణ, బాల నరసింహ, కొమ్ము యాదయ్య, చింతకింది రమేష్, చింతకింది ముత్తమ్మ, కొమ్ము వీరయ్య, బాలగరి మల్లేష్, చింతకింది రాములమ్మ, అగ్రినరసింహ, పెద్ద సంఖ్యలో దళితులు ఈ ధర్నా కు హాజరయ్యారు.

## బస్వాపురం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి:-సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మాలి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో (వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి మండలం పరిధిలోని బస్వాపురం ప్రాజెక్టు (నృసింహసాగర్ రిజర్వాయర్) నిర్మాణంలో భూములు కోల్పోయిన బస్వాపురం గ్రామానికి చెందిన 96 మంది పేద రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సీపీఎం భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో భువనగిరి ఆర్డీఓ కార్యాలయం ముందు సర్వేనెంబర్ 229 లోని 11 ఎకరాల 24 గంటల భూమి బస్వాపురం ప్రాజెక్టులో ముంపుకు గురైన 96 మంది రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ధర్నా నిర్వహించిన అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారి గారికి వినతిపత్రం ఇచ్చిన అనంతరం నర్సింహ మాట్లాడుతూ బస్వాపురం ప్రాజెక్టు పరిధిలోని సర్వే నెం. 229లో గల 110 ఎకరాల 24 గుంటల ప్రభుత్వ భూమిని బస్వాపురం గ్రామానికి చెందిన 96 మంది పేద రైతులు చాలా సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఆ పేద రైతులు తమ జీవనాధారమైన భూములను కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని గతంలో జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించి పలుమార్లు వినతిపత్రాలు ఇవ్వగా అప్పుడున్న కలెక్టర్ గారి ఆదేశాల మేరకు మండల రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, సదరు భూమిని సాగు చేసుకుంటున్న 96 మంది రైతులను గుర్తించారని గుర్తు చేశారు. అధికారులు రైతులను గుర్తించి నివేదిక ఇచ్చినప్పటికీ నేటికీ రైతులకు నష్టపరిహారం చెల్లించకపోవడం అత్యంత విచారకరమన్నారు. బస్వాపురం నిర్వాసిత రైతుల విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వం బాధ్యతగా లేరని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వము, అధికారులు స్పందించి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన బస్వాపురం గ్రామానికి చెందిన 96 మంది పేద రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధితులతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నర్సింహ హెచ్చరించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు కూడా ధర్నా నిర్వహించి తహశీల్దార్ వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కమిటీ సభ్యులు మద్యపురం బాల్ నర్సింహ, శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, రైతులు ఉడుత విష్ణు, మచ్చ వెంకట్ నర్సు, నరాల చంద్రయ్య, నాగరాజు, కృష్ణ, స్వామి, దేవదాసు, రాములు, బాలరాజు, అంజనేయులు, శివప్రసాద్, చంద్రమౌళి, మధు, ప్రభాకర్, బాలమణి, రామలీల, మహేశ్వరి, తిరుపతి, శ్రీశైలం, సత్యనారాయణ, ఐలయ్య, శ్రీను పోశయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సోన్ మండల బిజెపి నాయకులను అసెంబ్లీ ముట్టడికి ముందస్తు అరెస్టులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) సెప్టెంబర్ 07 నిర్మల్ జిల్లా సోన్ మండల్ బిజెపి నాయకులను అసెంబ్లీ ముట్టడికి ముందస్తు అరెస్టులు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను నిరసిస్తూ బిజెపి తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. సోన్ మండల పరిధిలోని పలు గ్రామంలో బిజెపి నాయకులను కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 30 యాక్ట్ అమల్లో ఉన్నందున ఎస్పీ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. పోలీసుల తీరును బిజెపి నేతలు ఖండించారు ఈ అరెస్టులో సోన్ మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి వెల్మల్ సర్పంచ్ రాచకొండ సాగర్ బిజెపి సీనియర్ నాయకులు మోత్కపల్లి నరేష్ దాసరి శ్రీనివాస్ బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు

## సదుల నగర్ గ్రామంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ జిపిఓ వినోద్



వాయిస్ టుడే నర్సాపూర్ హత్నూర మండలం సాదుల నగర్ గ్రామంలో సోమవారం నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంఆదేశాల మేరకు లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని సాదుల నగర్ గ్రామ జిపిఓ వినోద్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ వారి పాత రేషన్ కార్డు ఆధార్ కార్డు తీసుకువచ్చి వారికి కొత్త రేషన్ కార్డును తీసుకెళ్లాలని ఆయన గ్రామ ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## విద్యార్థుల ఫీజు రియల్ బర్మెంట్ విడుదల చేయాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన బిజెపి నాయకులను అరెస్టు చేసిన హత్నూర పోలీసులు

**వైస్ టుడే నర్సాపూర్**





రాష్ట్రవ్యాప్తంగా తెల్లవారుజాము నుండి బిజెపి నాయకులపై అరెస్టులు పర్వం కొనసాగుతుంది రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అరెస్టులను ఆపాలని ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని హత్నూర మండల్ బిజెపి అధ్యక్షుడు నాగబాబు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురి చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అరెస్ట్ అయిన వారిలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాజమండ్రి రెడ్డి ఖానాపూర్ సర్పంచ్ జైపాల్ బిజెపి ఆత్మకూరు మండలం ప్రధాన కార్యదర్శి గౌడ్ చర్ల శ్రీశైలం తలారి మల్లేష్ మండల బిజెపి నాయకులు పాండు రవి మల్లేశం సుధాకర్ బీరప్ప ప్రవీణ్ గౌడ్ వివిధ నాయకులు పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ సోమవారం షాపూర్ నగర్‌లోని తన నివాసంలో నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను కలుసుకుని వారి సమస్యలు, వినతులను స్వీకరించారు

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 07(వాయిస్ టుడే ) ఈ సందర్భంగా పలు కాలనీలకు చెందిన ప్రజలు తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు, మంచినీరు, అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజి నిర్మాణం లతోపాటు తదితర పనులను చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు వివరించిన కొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో ఆయన ఫోన్‌లో మాట్లాడి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. మరికొన్ని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.. అదేవిధంగా గాజులరామారం డివిజన్ పరిధిలోని నూతనంగా ఎన్నికైన పి.ఎం.రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాండు మరియు వారి కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా వారికి మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు అభినందనలు తెలియపరుస్తూ, కాలనీ అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని సూచించారు.. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పలు కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



# అర్హులకు అందాల్సిన సంక్షేమ పథకాలు ఎప్పుడు అందిస్తారు..



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 07(వాయిస్ టుడే )

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలతో ప్రజా పాలన చేపడతామని ప్రజలను నమ్మించిన కాంగ్రెస్ పార్టీ 1000 రోజులైనా నేటికీ 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారెంటీలను అమలులో పూర్తిగా వైఫల్యం చెందడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ దగా పాలనపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించనున్న నిరసన కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు చేపట్టిన “అధికారులకు వినతి పత్రాల సమర్పణ” కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్, జీడిమెట్ల, గాజులరామారం, దుండిగల్, కొంపల్లి, నిజాంపేట్ మున్సిపల్ సర్కిల్ ల కార్యాలయాల ముందు నిరసన తెలిపిన బిఆర్ఎస్ శ్రేణులు ఉన్నతాధికారులకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ వినతి పత్రాల సమర్పణల కార్యక్రమంలో భాగంగా....

**జీడిమెట్ల సర్కిల్ కార్యాలయంలో...**

జీడిమెట్ల సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్, జీడిమెట్ల డివిజన్లకు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు ఉప కమిషనర్ శంకర్ సింగ్ కలిసి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

**చింతల్ సర్కిల్ కార్యాలయంలో...**

చింతల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో రంగా రెడ్డి నగర్, చింతల్, జగద్గిరిగుట్ట డివిజన్లకు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు ఉప కమిషనర్ స్పందన కలిసి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

**గాజుల రామారం సర్కిల్ కార్యాలయంలో...**

గాజుల రామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో గాజుల రామారం, సూరారం డివిజన్లకు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు ఉప కమిషనర్ వెంకట్ రాములు కలిసి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

**కొంపల్లి సర్కిల్ కార్యాలయంలో...**

కొంపల్లి సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో కొంపల్లి , దూలపల్లి, సుభాష్ నగర్ డివిజన్లకు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు ఉప కమిషనర్ లావణ్య కలిసి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

**దుండిగల్ సర్కిల్ కార్యాలయంలో...**

దుండిగల్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో బహదూర్ పల్లి, బౌరంపేట్, దుండిగల్ డివిజన్లకు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు ఉప కమిషనర్ మణి కరణ్ కలిసి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

**నిజాంపేట్ సర్కిల్ కార్యాలయంలో...**

నిజాంపేట్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో బాచుపల్లి, ప్రగతి నగర్, నిజాంపేట్, బండారి లే ఔట్ డివిజన్లకు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు ఉప కమిషనర్ మణి కరణ్ కలిసి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అడ్డగోలు హామీలతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపుతూ అమలు కాని హామీలతో ప్రజలను మోసం చేశారు.

అమలు గాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలి

**డిమాండ్లు:-బి**

ఆడబిడ్డలకు మహాలక్ష్మి పథకం ద్వారా అందిస్తామన్న 2500 రూపాయల ఆర్థిక సహాయం, తులం, స్కూటీ అందించడంతోపాటు మహిళలకు రక్షణ కల్పించాలి. రైతన్నలందరికీ ప్రతి పంటకు రైతు భరోసా, కొరత లేకుండా ఎరువుల పంపిణీ, పంటలకు బోనస్, 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ .

**రైతు కూలీలకు సంవత్సరానికి 12, రూపాయల సహాయం.**

ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు. అర్హులైన నిరుద్యోగ యువతకు, నిరుద్యోగ భృతి, ఉద్యోగం, జాబ్ క్యాలెండర్ అమలు. విద్యార్థులకు విద్యా భరోసా, పెండింగ్ ఫీజు బకాయిల చెల్లింపు. ఆటో అన్నలకి ఏడాదికి 12,000 అందించాలి. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులకు ఇస్తామన్న 4000 పెన్షన్. బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, విద్యార్థి, యువజన, రైతు వంటి వర్గాలకు ఇచ్చిన అన్ని డిక్లరేషన్లను అమలు చేయాలి బస్తీలలో పూర్తిస్థాయి మౌలిక వసతులను కల్పించాలి. ప్రభుత్వ హామీలను అడిగితే అక్రమ కేసులు పెడుతున్నారు, వెంటనే ఆపడంతో పాటు అర్హులైన ప్రతి సభ్యుడికి ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను అందించాలి. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక పాలనను ప్రశ్నించేందుకు అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేయడం దుర్మార్గం.: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 7(వాయిస్ టుడే ) కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక పాలనను అసెంబ్లీ వేదికగా ప్రశ్నించేందుకు వర్షాకాల అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ దుండిగల్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని దుండిగల్ గండిమైసమ్మ సర్కిల్ కార్యాలయం వద్ద ఈరోజు ఉదయం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించేందుకు వెళ్తున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్ట్ చేయడం దుర్మార్గమని అన్నారు. ప్రతిపక్ష ప్రజాప్రతినిధులు ప్రజల తరఫున ప్రశ్నించకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని మండిపడ్డారు. కేవలం నల్ల దుస్తులు ధరించారనే సాకుతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అరెస్ట్ చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం ప్రతిపక్షాల హక్కు మాత్రమే కాకుండా ప్రజల తరఫున ఎన్నికైన ప్రజాప్రతినిధుల బాధ్యత అని తెలిపారు.ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించకుండా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన



వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ నిలుస్తుందని, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుండిగల్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణతో ఉపాధి ప్రత్యేక శిక్షణ కు యువతుల ఎంపిక




రాయికల్ (వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని చిన్నజీయర్ స్వామి ట్రస్ట్ భవనంలో జీఎంఆర్,ప్రతిమ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హోమ్ ఎయిడ్ హెల్త్ కోర్సులో శిక్షణ పొందుతున్న 19 మంది నిరుద్యోగ యువతులను వరంగల్‌లోని ప్రతిమ క్యాన్సర్ ఆసుపత్రిలో ఉద్యోగ శిక్షణకు ఎంపిక చేసినట్లు ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి తెలిపారు.ఎంపికైన వారికి 45 రోజుల పాటు ఆసుపత్రిలో ఉద్యోగ శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు.శిక్షణ అనంతరం అర్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు రఘుపతి తెలిపారు.

## తాతా మధును వెంటనే అరెస్టు చేయాలి : మధుయాష్కి గౌడ్

**ఎల్బీనగర్ సెప్టెంబర్ 7 (వాయిస్ టుడే )**



స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అత్యంత హేయమైనవని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. స్పీకర్ గారి పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై మధు యాష్కీ మాట్లాడుతూ.. సౌమ్యుడు, అదరి పట్ల ఎంతో గౌరవ మర్యాదలతో వ్యవహరించే స్పీకర్ పై అసభ్య, అనుచిత పదాలతో దూషించడం ఎవరు నేర్పిన సంస్కృతి.? అని ప్రశ్నించారు. వారి తల్లిని కూడా ఉద్దేశించి దూషించడం దుర్మార్గమని, అహంకారంతో మాట్లాడాడని పేర్కొన్నారు. దళితుడైన స్పీకర్ పై ఇంతటి వివక్ష, అసభ్య పదజాలం వాడుతారా..? అని ప్రశ్నించారు. దళితులంటే కేసీఆర్ కు, ఆయన పరివారానికి మొదటి నుంచీ చిన్న చూపేనన్నారు. దళిత ముఖ్యమంత్రి అని మోసం చేసిండని, దళితుడిని ఉపముఖ్యమంత్రి గా నియమించి.. ఓర్వలేక తొలగించాడని ఆరోపించారు. దళితులు ఉన్నత స్థానంలో ఉంటే ఓర్వలేనితనం కేసీఆర్, ది అని అన్నారు. ఒకప్పుడు కారంచేడు లాంటి దుర్మార్గలకు కారణమైన వారసుడే ఈ తాతా మధు అని, ఎం ఎల్ సి తాతా మధుపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి.. అరెస్టు చేసి జైలుకు పంపలని డిమాండ్ చేశారు. అతని సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. గౌరవ స్పీకర్ గని దూషించినందుకు కనీసం కేసీఆర్, ఆయన పార్టీ క్షమాపణ కూడా చెప్పకపోవడం దుర్మార్గమన్నారు. ఇది వారి అహంకారానికి నిదర్శనమన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో చేసిన మోసాలకు దళితులు బీఆర్ఎస్ ను దూరం పెట్టారని, ఇకముందు కూడా ఆ పార్టీకి అదే గతి పట్టనుందన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో

వేములపల్లి సెప్టెంబరు 7(వాయిస్ టుడే ) : ఎన్నికల ముందు వాగ్దానాలు ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీ విఫలమై ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కారణంగా టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేములపల్లి మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజావాణి లో వినతిపత్రం అందించడం జరిగింది. నార్కట్పల్లి అద్దంకి రహదారిపై రాష్ట్రరోకో నిర్వహించారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నాంరెడ్డి కరుణాకర్ రెడ్డి చిర్ర మల్లయ్య యాదవ్ కట్ట మల్లేష్ గౌడ్ లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతు బీమా పేరిట రైతులను మోసం చేయడంలో భాగంగా అదేవిధంగా మహిళలకు 2,500 ప్రతినెల ఇస్తామని అబద్ధపు వాగ్దానాలతో 420 సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రజలను మోసం చేయడమేనని ఈ సందర్భంగా వారు అన్నారు. వెయ్యి రోజుల పాలంలో ఏమి అభివృద్ధి చేయలేదని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. మండల కేంద్రంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీతో కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక ని నాదా లతో హోరెత్తించారు . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్ శెట్టిపాలెం సర్పంచ్ పెదపంగ



సైదులు నాయకులు నంద్యాల శ్రీరామ్ రెడ్డి నాగవెల్లి శంకర్ పేరాల కృపాకర్ రావు గురువారావు ఉగ్గే మునిశ్వర్ అమరారపు తిరుమలేష్ గోపాలరావు పెద్ద మాం వీరస్వామి పుట్టల పౌల్ మాతంగి సుధీర్ తదితరులు పాల్గొన్నారు

## దుండిగల్ సర్కిల్ పరిధిలో వనమహోత్సవ కార్యక్రమం



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 7(వాయిస్ టుడే ) పచ్చదనాన్ని పెంపొందించడమే లక్ష్యంగా దుండిగల్ సర్కిల్ ఆఫీస్ ప్రాంగణంలో సోమవారం వనమహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరన్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతైనా అవసరమని తెలిపారు. మొక్కల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలు, వాతావరణ సమతుల్యత మరియు చెట్ల యొక్క విశిష్టతను అక్కడి సిబ్బందికి, ప్రజలకు వివరంగా వివరించారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించడానికి ప్రతి ఒక్కరూ తమ ఇంటి చుట్టూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యు.బి.డి (యూ బి డి ) మేనేజర్ రఘువీర్ రెడ్డి, టి.పి.ఎస్ (టీ పి ఎస్ ) ముకేష్ సింగ్, ఎ.ఎం.సి (ఏ ఎం సి ) లక్ష్మయ్యతో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 14వ వార్డులో జనరల్ ఫండ్ తో 2 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన....భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... వాయిస్ టుడే (ప్రతినిధి):- భువనగిరి పట్టణంలోని స్థానిక 14వ వార్డు యందు రూ.2.00 లక్షలు మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులతో మురికి కాలువ పై స్లాబు నిర్మాణ పనులకు భువనగిరి మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె చంద్ర ప్రకాష్ రెడ్డి, ఆవార్డు కౌన్సిలర్ తుమ్మేటి పాండు, పచ్చాల జగన్మోహన్, బర్రె సంఘవి కరుణాకర్ అధికారులు డి ఈ ఈ, ఎం ఏ ఈ ఎస్ వార్డు ప్రజలు, నాయకులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల అరెస్టుపై నిరసన....

**లాలాపేటలో అడ్డుకున్న పోలీసులు**



నాచారం (వాయిస్ టుడే): అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆ పార్టీ నాయకులు లాలాపేటలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అంబేద్కర్ విగ్రహం వైపు నుంచి తార్నాక వైపు నిరసన ర్యాలీగా వెళ్తుండగా పోలీసులు అడ్డుకుని కార్యక్రమాన్ని నిలిపివేశారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ టీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్ మాట్లాడుతూ.. అసెంబ్లీలో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అప్రజాస్వామికమని ఆరోపించారు. ఎమ్మెల్యేలు ధరించిన చొక్కాలను సైతం పోలీసులు లాగివేసే పరిస్థితి రావడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిదర్శనమన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సునీల్ ముదిరాజ్, వేణుగోపాల్‌రెడ్డి, ఎర్ర నాగరాజ్, తుంగ లక్ష్మణ్, నాగేశ్వరరావు, రాజ్ నరసింహ, కృష్ణస్వామి, కాజా పాషా, వనజ ముదిరాజ్, పద్మ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## రాయికల్ లో జర్నలిస్ట్ లకు ఇండ్లు మంజూరు చేయాలి

రాయికల్( వాయిస్ టుడే)

అర్హులైన విలేఖరులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేసి ఇండ్లు నిర్మాణం చేసి జర్నలిస్ట్ కాలనీ ఏర్పాటు చేయాలని రాయికల్ ప్రెస్ క్లబ్ ఖిజాక్ రి అధ్యక్షులు చింతకుంట సాయికుమార్ ,ప్రధాన కార్యదర్శి సింగిడి శంకరయ్య కడకుంట్ల జగదీశ్వర్ లు అన్నారు రాయికల్ పట్టణంలో అనువైన ప్రదేశం ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్ ల వద్ద ఉన్న స్థలాన్ని మరియు నిరుపయోగంగా డబుల్ బెడ్ రూమ్ ల ఆసంపూర్ణ ఇండ్ల సముదాయంలో కూడ మండల వ్యాప్తంగా వివిధ వార్త మాధ్యమాలలో పని చెస్తూ ప్రభుత్వానికి ప్రజలకు వారధులుగా నిలిచినా జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు మంజూరు చేయవలసిందిగా మరియు మధ్యలో నిర్మాణం నిలిచి పోయిన డబుల్ బెడ్ రూమ్ భవనల సముదాయాన్ని ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వార పూర్తీ నిర్మాణం చేసి సీనియారిటీ ప్రతిపదికన గల జర్నలిస్టు లకు కేటాయించవలసిందిగా కోరగా ఇట్టి అంశంపై తహసీల్దార్ నాగార్జున సానుకూలంగా స్పందించారు ఇట్టి కార్యక్రమంలో ఎండి ముజఫర్ గుర్రాల వేణు , ఉపాధ్యక్షులు యాచమనేని కిరణ్ కుమార్ సింగని శ్యామ్ సుందర్ , ఓరుగంటి బీమారాజ్,ఇమ్మడి విజయ్ ,కళ్లెం శ్రీనివాస్ మాలావత్ వెంకటేష్ ,గంట్యాలప్రవీణ్ మహమ్మద్ షాకీర్ కోమటి రెడ్డి కృష్ణ రెడ్డి ,గంట్యాల ప్రవీణ్ ,మామడి పల్లి లక్ష్మన్ గట్టుపల్లినరేష్ ,దుగ్యాల రమాపతి రావు ,మారుతి ,ఇర్ఫాన్ ,కొండ కళ్యాణ్ ఉరుమాండ్ల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు

